సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 28 : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం యాసంగి 2022-23 వేలం ధాన్యం, 2023-24 కస్టమ్ మిల్లింగ్ రైస్‌పై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2022-23లో వేలం వేసిన ధాన్యాన్ని డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 2023-24 కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, సమయ పరిమితులను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

స్నిఫర్ డాగ్‌తో ముమ్మర తనిఖీలు

డాగ్‌తో బస్టాండు సెంటర్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఏటూరునాగారం, డిసెంబర్ 28 : మండల కేంద్రంలో శనివారం స్నిఫర్ డాగ్‌తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బస్టాండు సెంటర్, వై జంక్షన్, జాతీయ రహదారిపై, దుకాణాల్లో తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తాజుద్దిన్ తెలిపారు. వాహనాలను తనిఖీ చేశారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్స్‌తో తనిఖీలు చేపడుతున్నామన్నారు. గంజాయి. డ్రగ్స్, పేలుడు పదార్థాలను పసిగట్టి డాగ్ గుర్తిస్తుందన్నారు. అంతేకాకుండా హత్యలు, దోపిడీ చిక్కుముడులు, చోరీలను పసిగట్టనున్నట్లు పేర్కొన్నారు. యువత మత్తుకు బానిస కావద్దని, ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. డ్రగ్స్ నిర్మూలించే లక్ష్యం గా పోలీసులు పనిచేస్తున్నట్లు తెలిపారు. గంజాయిలాంటి మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారం తెలిస్తే సమాచారమందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీల్లో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

వర్తక సంఘం నూతన కమిటీ సభ్యులు

వర్తక సంఘం కమిటీ ఎన్నిక

గణపురం, డిసెంబర్ 28 : మండలంలోని చెల్పూర్ శ్రీ శ్రీనివాస వర్తక సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అయితు రమేశ్ తెలిపారు. అధ్యక్షుడిగా కిరణ్, వ్యవస్థాపక అధ్యక్షుడిగా అయితు రమేశ్, స్టీరింగ్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గండ్ర సత్యనారాయణరెడ్డి, అడ్డూరి శ్రీధర్‌రావు, సూర సంతోష్, బొడిగ చంద్రమౌళి, బోళ్ల పరశురాములు, ముప్పిడోజు రమేశ్, ములుకనూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా నానబోయిన అశోక్ , కోశాధికారి పాత రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ముప్పిడోజు రాజు, అడ్డగుడి రాజేందర్, ఆవుల శంకర్, కాతరాశి సంతోష్, సహాయ కార్యదర్శులుగా పట్టెం భద్రయ్య, కందారపు హయగ్రీవాచారి, ఉపాధ్యక్షులుగా ముదురుకోళ్ల రమేశ్, ముప్పిడోజు శ్రీనివాస్, పెండల రఘుపతి, దుంప నర్సయ్య, వేముల భాస్కర్, గడి రాజు, ఎడ్ల శీను, చక్రపు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల మధుకర్, మర్రి పోషమల్లు, అట్కాపురం వీరాచారి, ముఖ్య సలహాదారులుగా తాటిపల్లి రాజు, అకినపల్లి కృష్ణంరాజు, వేముల రఘు, మొకిరాల తిరుపతిరావు, అందె రమేశ్, రెంటాల రమేశ్, లింగంపల్లి నర్సింగరావు, ముదురుకోళ్ల విద్యాసాగర్, అన్నం భాస్కర్ రావు, ప్రచార కార్యదర్శులుగా నడిగొట్టు సుదర్శన్, కోమాకుల గంగరాజు, పెద్ది సతీశ్, కూనారపు రఘు, నానబోయిన యుగంధర్, కట్ట లక్ష్మణ్, వేముల దామోదర్, చల్లారి వెంకటాచారి, బొమ్మకంటి రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రేణుకుంట్ల సత్యనారాయణ, జితేందర్, గిద్దెమూరి సుధాకర్, దుంప రాజు, గడ్డం విజ్జిగను ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలోని మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ (స్త్రీ/పు) అర్జెంటుగా కావలెను. రూము, భోజనం ఫ్రీ. Q: 7-డిగ్రీ, జి|| 16 వేల నుంచి 18 వేలు. యూనిఫామ్/డ్రెస్‌కోడ్/ఐడి కార్డు కోసం 3600/- చెల్లించాలి. వెంటనే సంప్రదించండి. సెల్ : 9701768362.
NT-326630

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎగుమతులకు ప్రణాళికలు రూపొందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ఆచార్య జయశంకర్ ఉద్యాన వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 28 : టస్సార్, పత్తి, మిర్చి ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సుభాష్‌కాలనీలోని జయశంకర్ ఉద్యాన వనాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుంచి టస్సార్, పత్తి, మిర్చిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి వెబ్‌సైట్‌ను రూపొందించాలని ఆదేశించారు. ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గల అడ్డంకులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా నుంచి ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ చర్యలు చేపట్టాలని, ఉత్పత్తుల బేస్‌లైన్ డేటాను రూపొందించాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి నాణ్యత, నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తూ రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలి

ఉద్యానవనంలోని ఓపెన్ జిమ్, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో వేసిన రబ్బరు టైల్స్ పాడైపోయాయని వాటిని మార్చాలని, పరికరాలను మరమ్మతు చేయించాలని సూచించారు. ఉద్యానవనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యానవనం అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలి

అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులు, రంగులు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ పంచాయతీరాజ్, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 కేంద్రాలు అప్ గ్రేడ్, 50 కేంద్రాల్లో మంచినీరు, 64 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 64 కేంద్రాలకు రంగులు వేసే పనులు చేపట్టినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమలశాఖ జీఎం సిద్ధార్థ, నాబార్డు డీడీఎం రవికుమార్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఉద్యాన వనశాఖ అధికారి వెంకటేశం, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, ఖాదీ గ్రామీణాభివృద్ధిశాఖ ఏడీ రాఘవరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, పట్టణ ప్లానింగ్ అధికారి సునీల్, జిన్నింగ్, రైస్‌మిల్లర్లు, టస్సార్ కో ఆపరేటివ్ ప్రతినిధులు, పీఆర్, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యాన్ని కాపాడాలి

ములుగురూరల్, డిసెంబర్ 28 : ఏటూరునాగారం వన్యప్రాణి అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో ఉన్న విశిష్టమైన జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వృక్షశాస్త్రవేత్త, కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డాక్టర్ సుతారి సతీశ్ ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వశాఖ 2015లోనే నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ప్రమాదంలో ఉన్న వన్యప్రాణులను, వృక్షజాతులను కాపాడేందుకు చర్యలకు సూచించిందని తెలిపారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు స్పందించకపోవడం శోచనీయమని తెలిపారు. రాష్ట్ర కోటూరిజం రంగంలో ప్రకృతి పర్యాటకంలో ములుగు అగ్రస్థానంలో ఉందని, ఏటూరునాగారం అభయారణ్యాన్ని సున్నిత జీవావరణ ప్రాంతం(ఎకో సెన్సిటివ్‌జోన్)గా ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం 2015జూలై 27న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తీసుకున్న చర్యలను వెంటనే తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు తప్పక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇబ్బందులు లేకుండా చూడాలని వినతి

ఇసుక వాగు బ్రిడ్జిని పరిశీలిస్తున్న అధికారులు

వాజేడు, డిసెంబర్ 28 : మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ నుంచి చెరుకూరు గ్రామం వరకు కొనసాగుతున్న 163 జాతీయ రహదారి నాలుగులైన్ల రహదారి విస్తరణ పనులను శనివారం ఎన్‌హెచ్ అధికారులు పరిశీలించారు. మండలంలోని టేకులగూడెం గ్రామశివారు వరకు ఉన్న హైదరాబాద్ టూ భూపాలపట్నం 163జాతీయ రహదారిని అధికారులు పరిశీలించారు. పెద్దగోళ్లగూడెం ఇసుకవాగు బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతోపాటు రహదారి విస్తరణ పనుల్లో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎన్‌హెచ్ అధికారులకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఎస్ఈఈ బీ మోహన్, ఈఈ మనోహర్, డీఈఈ కుమారస్వామి, జేఈఈ రామ్మూర్తి పాల్గొన్నారు.

ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

గణపురం, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్‌లో సర్వే తీరును ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వివరాలు పక్కాగా సేకరించి యాప్‌లో అప్లోడ్ చేయాలని సర్వే అధికారులకు సూచించారు. రోజుకు కనీసం 30 నుంచి 40 వరకు సర్వే చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్రారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మహదేవపూర్,డిసెంబర్ 28 : మండలకేంద్రంతో పాటు మండల పరిధిలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి పుట్ట మధు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మహదేవపూర్, సూరారం మాజీ సర్పంచ్‌లు శ్రీపతిబాపు, నాగుల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్ ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ షాపుల వివాదం

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 28 : మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ షాపుల కాల పరిమితి పూర్తి అయ్యింది. ఆర్టీసీ అధికారులు టెండర్లకు పిలిచారు. షాపు యజమానులు ఎవరూ టెండర్లకు వెళ్లకుండా షాపులు ఖాళీ చేయకుండా వివాదం చేశారు. శనివారం షాపులను ఖాళీ చేయించేందుకు ఆర్టీసీ అధికారులు భద్రాచలం డీఎం తిరుపతి ఆధ్వర్యంలో బస్టాండ్‌కు చేరుకున్నారు. తక్షణమే పది షాపులను ఖాళీ చేయాలని, లేని పక్షంలో షాపులను కూల్చివేస్తామని హెచ్చరించారు. అయినప్పటికీ షాపు యజమానులు వినకపోవడంతో అధికారులు జేసీబీ సహాయంతో షాపులను కూల్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి షాపు యజమానులు, గ్రామపెద్దలు అధికారులతో మాట్లాడి షాపులను ఖాళీ చేసేందుకు సమయం కావాలని అడగటంతో ఖాళీ చేసేందుకు అధికారులు సమయాన్ని ఇచ్చారు. కాగా, పది షాపుల్లో ఐదు షాపులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ఐదు షాపులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

టేకుమట్ల, డిసెంబర్ 28 : మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని మహిళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పట్టాలిచ్చి రైతుబంధు వర్తింపజేయాలని ధర్నా

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

గోవిందరావుపేట, డిసెంబర్ 28 : కాస్తు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు అందించి రైతు బంధు వర్తింపజేయాలని గోవిందరావుపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ ధర్నాలో పెద్దఎత్తున పాల్గొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వందలాది మంది రైతులకు పట్టాలు లేక ప్రభుత్వ పథకాలు వర్తించక, బ్యాంకు రుణాలు రాక ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోడు భూములకు పట్టాలిస్తామని వాగ్దానం చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలని, రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండు రామస్వామి, రామచంద్రారెడ్డి, సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం, మహేందర్, మారబోయిన సారయ్య, కడారి నాగరాజు, గుండు లెనిన్, పల్లపు రాజు, ముమ్మిడి ఉపేంద్రచారితోపాటు 200మంది రైతులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సదుపాయాలు కల్పించాలి

ఏసీఎంవో డాక్టర్ పద్మజ

సింగరేణి మహిళా ఉద్యోగులతో కమిటీ సభ్యులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 28 : సింగరేణి మహిళా ఉద్యోగుల కోసం శాశ్వత రెస్ట్ షెల్టర్స్, వాష్ రూమ్స్ సదుపాయాలు కల్పించాలని ఏసీఎంవో డాక్టర్ పద్మజ అన్నారు. శనివారం గనుల్లో పని చేసే మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం జీఎం రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు కేటీకే-5 ఇంక్లైన్ గనిని సందర్శించారు. మహిళా ఉద్యోగులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. టాయిలెట్లు, రెస్ట్ షెల్టర్స్, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యురాలు పద్మజ మాట్లాడారు. గనుల్లో మున్ముందు ఇంకా మహిళల సంఖ్య పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా పర్మినెంట్‌గా రెస్ట్ షెల్టర్స్, వాష్ రూమ్స్, తదితర సదుపాయాలు కల్పించాలని గని అధికారులకు సూచించారు. సదుపాయాలపై జీఎంకు రిపోర్టు అందజేయనున్నట్లు తెలిపారు. ఏసీఎం ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, గని మేనేజర్లు భానుప్రసాద్, శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, సందీప్‌కుమార్, సాయికృష్ణ, వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 28 : సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా అన్నారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కంకల రాజయ్య, జిల్లా కార్యదర్శి తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, జిల్లా బాధ్యులు మల్లికార్జున్, శ్రీనివాస్, హేమ, నరేశ్‌కుమార్, చంద్రమౌళి, తిరుపతి, ఆసిఫ్ పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో నిరసన

ములుగురూరల్ : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా, బంజారా ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు సోమానాయక్, ఆల్ పెన్షనర్స్ ములుగు జిల్లా జనరల్ సెక్రటరీ దేవ్‌సింగ్, కోశాధికారి బాబునాయక్, వైద్యాధికారి పోరిక రవీందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ శ్యామల్‌నాయక్, బంజారా ఐక్య వేదిక సభ్యులు కొర్ర రాజన్న, అజ్మీరా బావ్‌సింగ్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, సోమిడి కరుణాకర్, కుమార్ పాడ్యా, ఎండీ ఫిరోజ్, సుజాత, రమేశ్, రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, భాగ్యలక్ష్మి, పుష్ప నీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక

మహదేవపూర్, డిసెంబర్ 28 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధిహామీ 14 విడత సామాజిక తనిఖీలో భాగంగా పీడీ నగేశ్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. గత ఆర్థిక సవంత్సరం 1.4.2023 నుంచి 31.3. 2024 వరకు మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో కూలీల ద్వారా రూ.4,44,67,06 ఖర్చు చేసి చేసిన పనుల నివేదికను చదివి వినిపించారు. ఈ పనుల్లో అవకతవకలను గుర్తించి రూ.1,14,71 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. సామాజిక తనిఖీలో తేలిన అభియోగాలపై సిబ్బందికి త్వరలో జిల్లా కార్యాలయం నుంచి షోకాజ్ నోటీసులు జారీ చేసి అనంతరం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రుబీన, క్వాలిటీ కంట్రోల్ అధికారి కే ధరమ్‌సింగ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో రమేశ్, జీపీ కార్యదర్శులు రమేశ్, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్‌గా శ్రీకృష్ణ

కృష్ణకాలనీ, డిసెంబర్ 28: ధర్మ సమాజ్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్‌గా దూడపాక శ్రీకృష్ణను నియమించినట్లు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి పూరెల్ల విష్ణు మహారాజ్ శనివారం తెలిపారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జి విష్ణు మహారాజ్, జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ తదితరులకు శ్రీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చిట్యాల, డిసెంబర్ 28 : ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు. శనివారం ఆయన పోలీస్ స్టేషన్లో మాట్లాడారు. ఆన్‌లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజురోజుకూ సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయన్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని సూచించారు.

వాహనాల తనిఖీ

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 28 : మండలకేంద్రంలోని షాపులలో సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావుల ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు వాహనాలను డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ చేపట్టారు. అనుమానిత వ్యక్తులు తారస పడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపించారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను కాపాడిన పోలీసులు

ఇందారపు సమ్మక్క కుటుంబ సభ్యులతో ఎస్సై తాజుద్దిన్

ఏటూరునాగారం, డిసెంబర్ 28 : ముల్లకట్ట గోదావరి బ్రిడ్జిపై నుంచి శనివారం సాయంత్రం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ మహిళను పోలీసులు కాపాడారు. ఎస్సై తాజుద్దీన్ కథనం ప్రకారం.. మండలకేంద్రంలోని బెస్తవాడకు చెందిన ఇందారపు సమ్మక్క భర్త తిరుమల్‌రావు క్యాన్సర్‌తో బాధపడుతూ రెండేళ్ల క్రితం చనిపోయాడు. దీంతో తల్లి గారి ఇల్లు మద్దెడుకు వెళ్లింది. శనివారం అత్త గారింటికి వచ్చి తన భర్త ఇంటిలో భాగం కావాలని కోరడం, ఆస్తి పంపకాల విషయంలో అత్త సూటి పోటి మాటలనడంతో మనస్తాపం చెంది చనిపోయేందుకు ముల్లకట్ట బ్రిడ్జి వద్దకు వెళ్లింది. విషయం తెలుసుకొని సదరు మహిళలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆత్మహత్య యత్నానికి గల వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులు, బంధువులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.